RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440


తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 20 పేజీలు: 04 శుక్రవారం 04 జులై 2025

## తెలుగు రాష్ట్రాలకు కొత్త జడ్జిలు



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ హైకోర్టులకు కొత్త జడ్జిల నియామకానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. బుధవారం జరిగిన సుప్రీంకోర్టు కొలీజియం సమావేశంలో ఐదుగురు న్యాయవాదులను జడ్జిలుగా నియమించేందుకు సిఫారసు చేయాలని నిర్ణయించింది.మేరకు తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జిలు గౌస్‌మీరా మొహిద్దీన్, సుద్దాల చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, జి. ప్రవీణ్ కుమార్ నియామకానికి.. ఏపీ హైకోర్టు జడ్జిగా జి. తుహిన్ కుమార్ నియామకానికి కొలీజియం సిఫారసు చేసింది.

## భారత్‌లో 2,500 రాజకీయ పార్టీలు



మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం ఘనా దేశ పార్లమెంటులో ప్రసంగించారు. భారత దేశంలో 2,500కుపైగా రాజకీయ పార్టీలు ఉన్నాయని ఆయన చెప్పేసరికి పార్లమెంటేరియన్లు ఆశ్చర్యంతో చిరునవ్వులు చిందించారు.మా రాష్ట్రాలను వివిధ పార్టీలు పాలిస్తున్నాయి. 22 అధికారిక భాషలు ఉన్నాయి. ఇక దేశంలో వేలాది భాషలున్నాయి. భారత్‌కు వచ్చే పర్యాటకులను విశాలహృదయంతో స్వాగతించడానికి ఈ భిన్నత్వమే కారణం. ఆ స్ఫూర్తివల్లే భారతీయులు ఎక్కడికి వెళ్లినా అక్కడి ప్రజలతో సులభంగా మమేకం అవగలుగుతున్నారు” అని చెప్పారు





## బెయిల్ తీర్పులను ట్రోల్


మన సాక్షి గొంతుక డెస్క్ సింగయ్య మృతి కేసులో నమోదైన కేసులపై దర్యాప్తును నిలిపివేయడంతో పాటు వరుసగా బెయిల్స్ ఇస్తున్నందున తన తీర్పులను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు.తిరుమల నెయ్యి కల్తీ కేసులో నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా తీర్పు ప్రకటించిన తర్వాత తాను ఇస్తున్న బెయిల్ తీర్పులను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని %ా%ఇప్పుడు ఈ తీర్పును కూడా ట్రోల్ చేస్తారని అన్నారు. ఈ వ్యాఖ్యలు చేస్తూ సారీ ఫర్ ది స్టేట్ అని వ్యాఖ్యానించారు.



## హైదరాబాద్ కు ఖర్గే...

మన సాక్షి గొంతుక డెస్క్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్‌రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు ఆయనకు స్వాగతం పలికారు.





YASHODA HOSPITALS

DATE: 03-07-2025

PRESS NOTE

SRI K. CHANDRA SEKHAR RAO, EX-CM OF TELANGANA HAS BEEN ADVISED ADMISSION THIS EVENING AT YASHODA HOSPITAL, SOMAJIGUDA. HE COMPLAINED OF GENERAL WEAKNESS. PRELIMINARY INVESTIGATIONS REVEALED HIGH BLOOD SUGARS AND LOW SODIUM LEVELS. ALL THE OTHER VITAL PARAMETERS ARE WITH IN THE NORMAL LIMITS. HE IS KEPT UNDER CLOSE OBSERVATION AND MEDICATIONS STARTED TO CONTROL DIABETES AND TO INCREASE SODIUM LEVELS. HIS CONDITION IS STABLE.

DR MV RAO
SENIOR CONSULTANT - GENERAL PHYSICIAN

YASHODA HOSPITAL Hyderabad

## ఆసుపత్రిలో చేరిన కేసీఆర్..

మన సాక్షి గొంతుక డెస్క్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకస్మికంగా అనారోగ్యానికి గురయ్యారు. గురువారం సాయంత్రం 6 గంటల తర్వాత.. ఆయననీరసంగాకనిపించడంతోపాటు.. నడవలేని స్థితికి చేరుకున్నారు.దీంతో కు టుంబ సభ్యులు ఆయనను హైదరాబాద్‌లోని యశోదా ఆసుపత్రికి తీసుకువచ్చారు. వెనువెంటనే ఆయన ను ఐసీయూకు తరలించినట్టు తెలిసింది.

## పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.



## అంగన్వాడీ హెల్పర్లకు గుడ్‌న్యూస్





మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో అంగన్వాడీ హెల్పర్ల కు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి కోసం గరిష్ఠ వయోపరిమితిని పెంచింది.హెల్పర్‌కు ప్రమోషన్ వయసును 45 నుంచి 50 ఏళ్లకు పెంచుతూ మహిళా శిశుసంక్షేమశాఖ నిర్ణయం తీసుకుంది. దీంతో రాష్ట్రంలోని 4,322 మందికి ప్రయోజనం కలగనుంది. ఈ అంశానికి సంబంధించిన దస్త్రంపై మంత్రి సీతక్క సంతకం చేశారు. దీనిపై త్వరలోనే ఉత్తర్వులు వెలువడనున్నాయి

## వైద్య రంగంలో విప్లవం





మన సాక్షి గొంతుక డెస్క్ రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంతి సత్యకుమార్‌తో కలిసి గురువారం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వైద్య ఖర్చులు తగ్గించేందుకు నిపుణులు ప్రయత్నించాలని చంద్రబాబు సూచించారు. బడ్జెట్‌లో వైద్య రంగానికి 13 వేల కోట్లు వ్యయమవుతోందని, టెక్నాలజీని వాడుకుంటే ఈ బడ్జెట్ గణనీయంగా తగ్గించవచ్చన్నారు.

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ , బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి బీఆర్ఎస్ పార్టీ పైన ఫోన్ ట్యాపింగ్ విషయంలో అనవసరమైన అసత్య ప్రచారాలను, ఊహాజనిత ఆరోపణలు చేస్తున్న కొన్ని ఆంధ్ర మీడియా ఛానెళ్లకు కేటీఆర్ సేన, బీఆర్ఎస్ పార్టీ యూత్ నుండి హెచ్చరించారు.నిరాధారంగా మీడియాలో వ్యక్తిత్వహననం చేస్తే, ఆరోపణలు చేస్తే భవిష్యత్తులో భౌతిక దాడులకైన వెనకాడబోమని కాంగ్రెస్ కు కొమ్ముకాసే కొన్ని ఆంధ్ర ఛానల్ లను హెచ్చరించారు.ఆంధ్ర మీడియాలోని కొన్ని చానెళ్లు బీఆర్ఎస్ పార్టీపైన అక్కసుతో కేటీఆర్ పైన అక్కసుతో వారికి నచ్చినట్టుగా మా పార్టీ నాయకులు పైన అసత్య ఆరోపణలు చేస్తున్న వారిని వదిలేది లేదని, బీఆర్ఎస్ అంటేనే ఉద్యమ నేపద్యమని అసత్య ఆరోపణ చేస్తే ఎవ్వరిని వదిలిపెట్టమని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రతివారం లేదా 15 రోజులకు సత్య దూరమైన విషయాలను తెరపైకి తెస్తూ అందరి దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా ఒక సూచన మీకు ప్రజలు అధికారం ఇచ్చారు కాబట్టి మీరు ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారంటీలను అమలుపరచండి కానీ ఎప్పుడూ బి.ఆర్.ఎస్ పార్టీని ఆడిపోసుకోవడం తగదని తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్, తంగళ్లపల్లి కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, నందగిరి భాస్కర్ , నాయకులు యండి.జహంగీర్, మండల ఉపాధ్యక్షులు మామిడాల విజయ్, కేటీఆర్ సేన మండల ఇంచార్జ్ చందన అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ బాలచంద్రుడు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

ప్రపంచ మెకానిక్స్ డే సందర్భంగా మోటర్ సైకిల్ మెకానిక్స్అసోసియేషన్ గద్వాల టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధిఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే "మెకానిక్స్ డే ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఎస్ఐ గారు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ అలాగే కాలం పరిమితి చెందిన వాహనాలు నడపకూడదు అని ఒక సందేశాన్ని ఇస్తూ ప్రతి మెకానిక్ గుర్తింపు కార్డులు కచ్చితంగా ఉండాలి అనే సందేశాన్నిస్తూ మాట్లాడారు గద్వాల్ టౌన్ అసోసియేషన్ అధ్యక్షులు, సుభాన్ అలాగే సీనియర్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ మెకానికులు ఇక్బాల్,మధు, జాఫర్,శాలం,బద్రి, బాబు, మహబూబ్, పరశురాం, శ్రీనివాస్, అయూబ్, సుదర్శన్, సాదిక్, ఉమర్, నరసింహ, అందరూ పాల్గొని ప్రోగ్రాం ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క మెకానిక్ పేరుపేరునా కృతజ్ఞతలు



## నూతన తహశీల్దార్ని మర్యాదపూర్వకంగా కలిసిన చింతకాని మండల బీజేపీ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్ టీ కరుణాకర్ రెడ్డిని చింతకాని మండల భారతీయ జనతా పార్టీ తరఫున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండా గోపి, ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య,సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను, అనగాని రామారావు,కుందాం అనంతరెడ్డి, మరియు ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, పర్సగాని ఎల్లయ్య, కొండా వెంకన్న, యువమోర్చ మండల అధ్యక్షులు సతేనపల్లి గోపి,నాయకులు చింతాల తాతారావు,పులి ప్రవీణ్,పంది నితీష్,వలనుకొండ నరసింహారావు,తదితరులు పాల్గొన్నారులి




## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ రాజు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జులై 03.క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని ఠాగూర్ స్టేడియం సమీపం లో గల ప్రాథమిక పాఠశాలలో యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ దాతల సహకారం తో 40మంది విద్యార్థులకు మున్సిపాలిటీ కమీషనర్ రాజు చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్ లు గురువారం పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ కు సంబంధించిన సమస్యలు చెప్పగా కమీషనర్ రాజు సమస్యల పరిష్కారం కోసం స్కూల్ చుట్టూ కంచె, గేట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువత అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ మాట్లాడుతూ... యువత స్వచ్ఛంద సేవా సంస్థ కు సహాయం చేస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో దాతలు గణేష్ యువత ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి , కార్యదర్శి కరుణాకర్, పేరేంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహశీల్దార్ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన టీ.కరుణాకర్ రెడ్డిని చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,జిల్లా ఆత్మ అడ్వైజర్ %ꠄ%మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున,మధిర నియోజకవర్గ గాంధీపదం కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప,మండల ఎస్సీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తడికమళ్ళ రమేష్, మండల సేవదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్,సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, రైల్వే కాలనీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి శేషగిరిరావు,మండల ఎస్సీ సెల్ కోశాధికారి ఇటుకరాళ్ల లెనిన్,తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లందులపాడులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన వంద రోజులు యాక్షన్ ప్లాన్లో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధి ఇల్లందలపాడులో పలు వీధుల్లో కాలవల్లో పూడిక,పిచ్చి మొక్కలు తొలగింపు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,గ్రామస్తులు సూర్యదేవర కోటేశ్వరరావు, కోట డేవిడ్,వాసిరెడ్డి నాగేశ్వరరావు,తేల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అందరం కలిసికట్టుగా ప్లాస్టిక్ ను వ్యతిరేకిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం




ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా ఉద్యమించడం హర్షించదగ్గ విషయం అన్నారు.బిప్లాస్టిక్ ను వ్యతిరేకిస్తూ ఒకపక్క ఉద్యమిస్తూ మరోపక్క వారికి వీలైనంతగా ఉచిత క్లాత్ బ్యాగులను పంపిణీ చేయడం వారికి పర్యావరణం పట్ల ఉన్న శ్రద్ధకు నిర్వచనం అన్నారు. వారితో పాటు మనం కూడా ప్రతి ఒక్కరం పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా తీసుకొని ప్లాస్టిక్ బ్యాగులను వాడకుండా కేవలం క్లాత్ బ్యాగులను వాడి పర్యావరణాన్ని కాపాడుకోవాలి అన్నారుబిఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సోషల్ మీడియా మండల కన్వీనర్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అన్ని మున్సిపల్ కేంద్రాలలో బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలి

బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు డిమాండ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 3 హైదరాబాద్ తెలంగాణ వ్యాపితంగా ఉన్న 129 మున్సిపల్ కేంద్రాలలో బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని అలాగే ప్రతి నియోజకవర్గంలో అదనంగా 119 గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకుల పాఠశాలలకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉన్న దృష్ట్యా పాఠశాలల సంఖ్య పెంచాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి గురుకుల సీట్లు ఇవ్వాలని ప్రస్తుతం బీసీ గురుకుల పాఠశాలలు అడ్మిషన్లు లక్షల సంఖ్యలో దరఖాస్తులు రాగా కొన్ని వేల మందికి మాత్రమే సీట్లు ఇచ్చారని ఇంకా లక్షల సంఖ్యలో విద్యార్థులు సీట్లు లభించక నానా ఇబ్బందులు పడుతున్నారని బీసీ జనాభా తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం గా వున్నందున సహజంగానే చదువుకునే పిల్లల సంఖ్య కూడా అంతే ఉంటుందని అందువల్ల డిమాండ్లను గమనంలో ఉంచుకొని అదనంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రతి బీసీ విద్యార్థిని విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలని ఆయన కోరారు గత 13 నెలలుగా 450 కోట్లపైగా అద్దె బకాయిలు చెల్లించక భవనాల యజమానులు తాళాలు వేసే పరిస్థితి దాపురించిందని విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యి మూడు వారాలు దాటినప్పటికీ విద్యార్థులకు టై,బెల్టు,బూట్లు, స్కూల్ యూనిఫామ్ ఇవ్వలేకపోయారని వెంటనే కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసి గురుకుల పాఠశాలలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చేసి విద్యార్థులను ఆదుకోవాలనిఆయన కోరారు.

## తెలంగాణ బిజెపి నూతన అధ్యక్షులు రామచంద్రా రావుని మర్యాదపూర్వకంగా కలిసిన మంచిరియల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్



మనసాక్షి గొంతుక మంచిర్యాల్ : తెలంగాణ బిజెపి చీఫ్ గా ఎన్నికైన రామచంద్రరావుని మంచిర్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి అయోధ్య జ్ఞాపిక మరియు భగవద్గీతను అందించారు భగవద్గీత లోని రాజనీతిని అనుసరిస్తూ తెలంగాణలో కూడా అయోధ్యలో రాముడు పరిపాలించినట్టు రామచంద్ర రావు అధ్యక్షతన తెలంగాణలో రామరాజ్యం వచ్చేలా కృషి చేయాలని ఆశిస్తూ, ప్రజా పాలన రావాలని వారిని కోరి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## పలు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేత



మనసాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 03.క్యాతన్ పల్లి ఆర్ఓబి కి ఇరువైపులా బ్రిడ్జి ముగింపు నుండి సర్వీస్ రోడ్డు కలపడం ద్వారా ప్రమాదకరంగా ఉండడం వలన ఇరువైపులా పొడిగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ రాజుకి ఏల్పుల సత్యనారాయణ, కనుకుంట్ల మహేష్, మహంకాళి శ్రీనివాస్ గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆర్ఓబి పైన విద్యుత్ దీపాలు వేయించాలని, విట్టల్ నగర్ నుండి రోడ్డు వెడల్పు చేయాలని, శ్రీనివాస గార్డెన్ నుండి కుర్మపల్లి అండర్ బ్రిడ్జి వరకు రోడ్డు ఇరువైపులా వైట్ లైన్స్ వేయాలని, ప్రమాదాలు జరగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం సురేష్, సందీప్ సింగ్ పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 04 జులై 2025

## జులై 4వ తేదీన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో
## జరగనున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధికార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ గారి అధ్యక్షతన సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్యంగా పాల్గొన్నారు.ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు ఏకమవాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ఇది పెద్ద దిక్సూచి అవుతుందని మంత్రివర్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.



## పార్టీ కార్యకర్త పిల్లల చదువులకు ఆర్థిక సహాయం

జూలై 3 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మాజీ వార్డ్ మెంబర్ గట్టు అశోక్ గత కొన్ని నెలల క్రితం లారీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుడి కాలుని కోల్పోవడం జరిగింది,ఆయన ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వారి పిల్లల చదువుల అవసరం కోసం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆత్మకూరు మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ 5000/- రూపాయలు మరియు 50 కిలోల బియ్యం అందించారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, సాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజీమ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్,నాయకులు నాతి రాజు, రంగ సత్యనారాయణ, పంజాల కృష్ణమూర్తి,విద్యార్థి విభాగం అధ్యక్షులు గడ్డం సతీష్, గట్టు శంకర్, మాధ సత్తయ్య, బండ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ మైనార్టీ గురుకుల
## పాఠశాల నందు విద్యార్థులకు యూనిఫామ్లను పంపిణీ
## మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన యూనిఫామ్ టై బెల్టులను మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కె షమీం అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణలో విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతోటి ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లు ఖర్చుపెట్టి అన్ని వసతులతో ఈ ప్రాంతంలో ఉన్న పేద విద్యార్థులందరూ చదువుకునే విధంగా గురుకుల పాఠశాలను నిర్మాణం చేయటం జరుగుతుంది అన్నారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మెదటి సంవత్సరం 58 స్కూళ్లకు రూ.11,600 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, గురుకుల విద్యార్థులకు డైట్ ఛార్జీలు 40శాతం కాస్మొటిక్ ఛార్జీలు 200శాతం రాష్ట్ర ప్రభుత్వం పెంచడం జరిగింది, పేద విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో విద్య, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ హబ్‌లుగా అభివృద్ధి చేయటం, గ్రామీణ యువతకు గ్రీన్ స్కిల్స్ శిక్షణ, ఇవన్నీ తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి ఆలోచనల్లో భాగం అన్నారు.విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని మెరుగైన విద్య కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేయడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని, మన నియోజకవర్గంలో ఎర్రుపాలెం మండలంలో ఇంకో గురుకుల పాఠశాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశారు. వ.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, భాణావత్ వెంకటరమణ నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ, మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర,మైలవరపు చక్రి, తిరువేదుల రమేష్,అధ్యాపక సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకులకు ఒక చట్టం సాధారణ ప్రజలకు మరోచట్టమా?




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం తొండలగోపవరం గ్రామపంచాయతీ పరిధిలోని తొర్లపాడు గ్రామంలో రోడ్డు ప్రక్కన నిర్మించిన ఇల్లు తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులు ఆదేశాలతో గ్రామపంచాయతీ కార్యదర్శి, మద్దాల ఏబు తండ్రి పద్మారావు పేరుతో ఇంటివారికి నోటీసు ఇచ్చి వెంటనే తొలగించాలని ఆదేశించారు.గ్రామంలో ఇలాంటి నోటీసు రావడం చూసి గ్రామస్తులంతా ఆశ్చర్యపోయారు. గ్రామంలో ఉన్న అధికార పార్టీ నాయకులు రాజకీయ కక్ష సాధింపు కోసం ఇలాంటి నోటీసులు పంపించారు అని గ్రామస్తులంతా ఇలాంటి వేధింపులను ఖండించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు మధిర ఎండిఓ కార్యాలయం మరియు ఆర్ అండ్ బి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ ఆందోళన ఉద్దేశించి సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కొందరు అధికార పార్టీ నాయకులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేరు ఉపయోగించి ఇలాంటి పనులు చేస్తున్నారని దీనిని బట్టి విక్రమార్క సమర్థిస్తున్నారని మేము భావించడం లేదని అధికారులు కూడా ఇలాంటి విషయాలను ఆలోచించి పని చేయాలి తప్ప ప్రజల మధ్య రాజకీయ ద్వేషాలు పెంచే విధంగా పనిచేయవద్దని విజ్ఞప్తి చేశారు.తొండలగోపవరం గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి గ్రామములో ఆర్ అండ్ బి స్థలం గ్రామపంచాయతీ స్థలం ఆక్రమణకు గురైతే తప్పకుండా వెలికి తీయాలని ఆ విషయంలో అన్ని రాజకీయ పార్టీల పట్ల అధికారులు సమాన చర్యలు తీసుకోవాలని కోరారు.ఆ గ్రామపంచాయతీ పరిధిలో ఏ ఒక్కరికి నోటీసులు ఇవ్వకుండా కేవలం సిపిఎం పార్టీ కార్యకర్త అయిన మద్దాల ఏబుకు మాత్రమే నోటీసు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు? ఇప్పటికైనా అధికారులు గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నట్లు ఆక్రమణకు గురైన స్థలానికి ఆర్ అండ్ బి అధికారులు మార్కింగ్ పెట్టి అందరికీ నోటీసులు ఇవ్వాలని సిపిఎం పార్టీ కూడా డిమాండ్ చేస్తుందని తెలియజేశారు.గ్రామంలో అన్యాక్రాంతమైన దళితుల ఇళ్ల స్థలాలు వెంటనే హద్దులు ఏర్పాటు చేయాలని ఆ స్థలాలను ఇంటి స్థలం లేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని హితోవ పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య, ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్,మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి,పార్టీ నాయకులు నాయుడు శ్రీరాములు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరుపేదలను గుర్తించిన ఏకైక పార్టీ కాంగ్రెస్...
### కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదల ఇండ్లు



మన సాక్షి గొంతుక/చేర్యాల /జనగామ జనగామ నియోజకవర్గంలో, చేర్యాల లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న పాల్గొని మీడియాతో మాట్లాడుతూ జనగామ ప్రాంత అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాపరెడ్డి అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం నేరుగా అందుతుందని, ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు భరోసాగా ఉంటుందని సొంత ఇంటి కలలు నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కోమ్మూరి ప్రశాంత్ రెడ్డి,పలువురు పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గోపాల్ నగర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట
### గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ డిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇందులో గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ ఆధ్వర్యంలో గోపాల్ నగర్ లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి పేదవారికి ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అది జనగామ టిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తోనే సాధ్యమైందని అన్నారు. జనగామ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలను తీర్చే నాయకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. గోపాల్ నగర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని తెలియజేశారు. ఇంకా కొంతమందికి ఇల్లు రాలేదని ఎవరు బాధపడద్దని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతి పథకం నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అనేక పథకాలు పార్టీ చెప్పిన విధంగా అమలు చేసిందని ఇంకా రానున్న రోజుల్లో అనేక పథకాలు పేద ప్రజల కోసం సీఎం రేవంత్ రెడ్డి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సారధ్యంలో అమలు అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పస్తం పోశయ్య, గంగర బోయిన మహేందర్, సోలా బాలరాజు, చింతల కర్ణాకర్, గంగారబోయిన ఐలయ్య, నీలనవీన్ ,నాగభూషణం, సిరిపాటి రామదాస్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు విద్య తో పాటు నాయకత్వ లక్షణాలు ముఖ్యం

మన సాక్షి గొంతుక/జనగామవిద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పాఠశాల స్థాయి నుంచే అలవరచుకోవాలని నారాయణ విద్యాసంస్థల వరంగల్ డీజీఎం రిజ్వాన అన్నారు. గురువారం జనగామ నారాయణ పాఠశాలలో 'క్యాబినెట్ ఇన్ స్టలేషన్ ' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా సబ్ జైలర్ పి కృష్ణ కాంత్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత లు పాఠశాల స్థాయి నుంచి నేర్చుకోవాలన్నారు . పాఠశాల ప్రిన్సిపాల్ ఫుర్షానా గారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల మార్చ్ ఫాస్ట్, విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస చారి , హై స్కూల్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ , అకాడమిక్ డీన్ విక్రమ్ , ఏవో చారి , అన్వర్ , ఇమ్రాన్ , వైస్ ప్రిన్సిపల్ రేణుక , ఈ కిడ్స్ ఇంచార్జ్ శ్రీలేఖ గారు, మరియు ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల ను జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సారథ్యంలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర యువ నాయకుడు కొమ్మురి ప్రశాంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితమై పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం. ఇక్కడ ప్రతి పేదవారికి న్యాయం జరుగుతోంది. ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు ఈ పట్టాలు వారిచూస్తున్న పెదలకు ఈ పట్టాలు వారి కలలను సాకారం చేస్తున్నాయి. తలదాచుకునే చోటు కలిగిన ప్రతి కుటుంబం సమాజంలో గౌరవంతో బతికే అవకాశం పొందుతుంది, అని పేర్కొన్నారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆశ్రయమైన ఇంటిని కల్పించడంలో ఎంతగానో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇది కేవలం పట్టా కాదు, పేదల భవిష్యత్తుకి బలమైన పునాది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తలదాచుకునే ఇంటి కోసం ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఇల్లు అందిస్తోంది అని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా సందీప్,జంగిటి విద్యనాథ్ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, బాలకిషన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కూరాకుల రవి,కర్రె నరేష్, కొండా హరికృష్ణ, నీల రమేష్, జంగిటి సిద్ధులు, మోహన్,అఖిల్ మాల తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# పారా అంజలి మృతి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామానికి చెందిన పారా కిషోర్ లక్ష్మి దంపతుల కుమార్తె అంజలి 9-9-2024న సిరిపురం గ్రామానికి చెందిన తడికమల్ల రాము అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ఉదయం 10గంటల సమయంలో అంజలి ఆత్మహత్య చేసుకుంది.తన కూతురి మృతి అనుమానంగా ఉందని తగు విచారణ చేసి న్యాయం జరిపించండి అని తల్లితండ్రులు పారా కిషోర్ లక్ష్మిలు మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినారు.



# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

## నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్, కురుమలగూడ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మరియు పెండింగ్‌లో ఉన్న పనులపై ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యంగా గాంధీనగర్ నుండి నాదర్గుల్ వెళ్లే మెయిన్ రోడ్డు నిర్మాణానికి అంతరాయంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, మరియు చెట్లు నాలుగు రోజుల్లో తొలగించాలని అట్టి రోడ్డు పనులు వారం రోజుల్లో ప్రారంభించాలని విద్యుత్ మరియు ఫారెస్ట్ అధికారుల్ని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.

కురుమలగూడ జెఎన్ఆర్ఎం అపార్ట్మెంట్ వాసులకి త్రాగడానికి మంచినీరు అందించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల్ని ఆదేశించారు.

పలు అభివృద్ధి పనులు టెండర్లు పూర్తయినా ఇప్పటికీ ప్రారంభం కాని పరిస్థితిపై ఆరా తీయగా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణమని స్పష్టమైందన్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని, అవసరమైతే కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్త కాంట్రాక్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తిచేసి పనులను వెంటనే ప్రారంభించాలని, అలాగే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల అధికారులు, మున్సిపల్ డీఈ, ఏఈలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెర్ విజయవంతం చేయాలి

## ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 03. మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సిహెచ్ పి లో జూలై 9న, నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ గురువారం విడుదల చేశారు. కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ ఆలీ అన్నారు. అన్ని జాతీయ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయని, సింగరేణిలో సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడు లుగా చేస్తూ కార్మికులను కట్టు బానిసలను చేసి కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమ్మె పిలుపునిచ్చాయన్నారు.ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, సిఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్టియు కార్మిక నాయకులు పాల్గొన్నారు..




# ప్లాస్టిక్ అనేది ప్రస్తుత భవిష్యత్ తరాలకు ప్రమాదకరం.. నిమ్మల శ్రీనివాస్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 3 హైదరాబాద్ ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ ఉత్పత్తుల వల్ల పర్యావరణానికి హాని కలగటమేకాక అనేక అనర్థాలకు దారి తీస్తుందని సామాజిక వేత్త, పర్యావరణ ప్రేమికులు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. జూన్ మూడవ తేదీ నో ప్లాస్టిక్ బ్యాగ్స్ డే ను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తులను సాధ్యమైనంత వరకు తగ్గించి గుడ్డతో తయారుచేసిన చేతి సంచులను వాడాలని దీనిపై తాను గతంలో నిర్వహించిన అనేక కార్యక్రమాలను గుర్తు చేశారు. ఈ ప్లాస్టిక్ ఉత్పత్తులు భూమిలో కలవటానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని అనేక ఆధారాలకు దారితీస్తుందని రానున్న మన భవిష్యత్ తరాల వారి మనుగడకు ప్రమాదకరంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ సమస్యల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఎస్సై రాజేశ్వర్ గౌడ్ దుర్మరణం...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 3 హైదరాబాద్ బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం లో బందోబస్తు నిర్వహించి తిరిగి ఇంటికి వెళుతుండగా బుధవారం రాత్రి సంగారెడ్డి జిల్లా చేర్యాల గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫిల్మ్ నగర్ ఎస్సై రాజేశ్వర్ గౌడ్ మృతి చెందారు. అతను ప్రయాణిస్తున్న కారు లారీని వెనుక నుండి అతివేగంగా ఢీకొట్టడంతో ఆయన సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. రాజేశ్వర్ గౌడ్ స్వస్థలం సంగారెడ్డి లోని చాణక్యపురి కాలనీ ఈ ప్రమాదంలో రాజేశ్వర్ గౌడ్ మృతి చెందడంతో ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ తో పాటు ఆయన కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి అతివేగమే కారణమని తెలుస్తుంది.



# ఇందిరమ్మ ఇళ్లకు మట్టి ఎక్కడ?.

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో. టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ మాట్లాడుతూ...పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడం జరుగుతుంది చాలా గ్రామాలలో బేస్మెంట్ వరకి కట్టడం పూర్తయింది. అయినప్పటికీ ఆ పునాదిలో మట్టి నింపుకునే అవకాశం ప్రభుత్వం కల్పించాలని అర్హులు అయితే ఎవరైతే ఉన్నారో వారందరినీ గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి సొంత గ్రామంలోనే మట్టి తీసుకునే అవకాశం కల్పించాలి ఇప్పటికే చాలా గ్రామాలలో పనులన్నీ ఆగిపోయి ఉన్నాయి ప్రభుత్వం ఇప్పటికైనా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాదు మట్టి కూడా కల్పించే విధంగా చూడాలని మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ తెలియజేశారు

# తాత్కాలిక మరమ్మత్తులైన చేయండి



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్జిలుగుమాడు ఒకటవ వార్డులో డ్రైనేజీ గుంటలు తీసి సరిగా పూడ్చలేదని దీని వలన తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గృహవాసులు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా విద్యార్థులు కోసం వచ్చే పాఠశాల వాహనాలు రాకపోవడం పిల్లలను పంపించడం చాలా నరకయాతనగా ఉంది. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో జారిపోయి ప్రమాదాలు అనేకం జరిగాయి. అధికారులు స్పందించి మట్టి జారకుండా గ్రావెల్ వేయవలసిందిగా ఒకటో వార్డు మున్సిపాలిటీ జిలుగుమాడువాసులు కోరుతున్నారు.



# జులై 7న గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేదం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షతన ఉద్యమ సన్నాహాక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహా మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ, చెదురుపల్లి లింగం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, బక్కని అశోక్ మాదిగ, కొండని మహేందర్ మాదిగ, కృష్ణ మాదిగ, బక్కని శ్రీనివాస్ మాదిగ, ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, బక్కని లోకేష్ మాదిగ, బక్కని సుమన్ మాదిగ, బక్కని ఠాగూర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



# నేరడ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చింతకాని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. గ్రామ అధ్యక్షుడిగా కోట శంకర్ మాదిగ,ఉపాధ్యక్షుడిగా గుండెపోగు నరేష్, ప్రధాన కార్యదర్శిగా పెరిక ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా అన్నేపోగు సురేష్, ప్రచార కార్యదర్శిగా కనకపుడి సురేష్, కనకపుడి శివ కృష్ణ,ఏసుపోగు శంకర్, కోట నాగేశ్వరరావు, పెరిక సతీష్, కనకపుడి భాస్కర్, మోలుగు శంకర్రావు, కిన్నెర నాగయ్య, కనకపుడి శంకర్,కోట గాంధీ, మోజోబు శంకర్,కనకపుడి శంకర్, కోట ముత్తయ్య,కనకపుడి మహేష్,పెరిక నరేష్ (నందు), కోట నరేష్, కోట రవి, మోలుగు శివ,నాగరాజు, నారపోగు లక్ష్మణరావు, గౌరవ సలహాదారులుగా కోటా హుస్సేన్, పెరక గోవిందరావు కనకపుడి నాగయ్య(ఆటో),కనకపుడి మధు గ్రామ కమిటీగా ఎన్నుకోవడం జరిగింది

# రోడ్డు ప్రమాదాలను నివారించాలని ట్రాఫిక్ పోలీసులకు వినతి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 3 హైదరాబాద్ ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలోని 119 డివిజన్ మందుల బస్తి వద్ద రోడ్డు చాలా ఇరుకుగా ఉండడంతో చాలా రోజులుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కార్పొరేటర్ యుద్ధం నరసింహ యాదవ్ మరియు స్థానిక ప్రజలు కలసి ట్రాఫిక్ సీఐ కి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం ట్రాఫిక్ సిఐ కార్పొరేటర్ తో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితులను గమనించారు. స్పందించిన సీఐ వెంటనే ఎస్సై విజయ్ కాంత్ మరియు సిబ్బంది మహిపాల్ రెడ్డి పంపించి సమస్యను పరిష్కరించాలని ఆ ప్రదేశంలో ఒక కానిస్టేబుల్ డ్యూటీకి అనుమతించారు. సమస్యపై స్పందించిన ట్రాఫిక్ పోలీసులను మందుల బస్తీ వాసులు కార్పొరేటర్ యుద్ధం నరసింహ యాదవ్ కొనియాడారు.


RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 02 జులై 2025

# మహేశ్వరంలో మలబార్ గ్రూప్ తయారీ యూనిట్

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

# మలబార్ గోల్డ్ కంపెనీ ఓపెనింగ్

పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్






మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. ప్రముఖ గోల్డ్ కంపెనీ తమ బంగారు ఉత్పత్తులకు నిలయంగా మారే విధంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కృషి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.మహేశ్వరం మండలం కేసీ తండా గ్రామంలో మలబార్ గోల్డ్ కంపెనీ కార్యకలాపాల యూనిట్ ప్రారంభించారు.ఇప్పటికే కేఎల్ఆర్ ఆధ్వర్యంలో స్కిల్ యూనివర్సిటీ పనులు సహా ఫ్యూచర్ సిటి పనులు, మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ శ్రేణులు కొనియాడారు.



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు

# పట్టాల పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బండ నాగారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు పంచాయతీ సెక్రెటరీ భరత్ కుమార్, మాజీ దేవస్థానం చైర్మన్, చల్లా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజల ఇంటిని కల నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు, ఇది పేద ప్రజల కొరకు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అని రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు జంగిలి స్వామి, ఇజ్జగిరి నరేష్, ఇజ్జగిరి పరుశు రాములు, లక్ష్మాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# మొహర్రం పీర్ల పండుగ కు వసతులు కల్పించాలి

వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ సమీర్

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేపేట గ్రామంలో అబ్దుల్ సమీర్ మాట్లాడుతూ... ఈనెల 5 6 తేదీలలో పీర్ల పండగ సందర్భంగా పరిసరాలు శుభ్రం చేయించాలని మహేశ్వరం మండల అభివృద్ధి అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా,మొహర్రం ఉత్సవ కమిటీ మహేశ్వరం మండల అధ్యక్షులు మహమ్మద్ జలాలుద్దీన్,. కమిటీ సభ్యులు. మహమ్మద్ హబీబ్దిన్,మహమ్మద్ అలీ,మొహమ్మద్ ఆబిద్,మహమ్మద్ అర్బాస్, తదితరులు పాల్గొన్నారు



## నేడు ఎల్బీ స్టేడియంలో నిర్వహించే

## బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి:

చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి జై బావు..జై.. భీం..జై సంవిదాన్ కార్యక్రమలో భాగంగా నేడు శుక్రవారం నగరంలోని ఎల్బి స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ పిలుపునిచ్చారు. శంకర్పల్లి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మునిసిపల్, మండలం పార్టీ నాయకుల, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ నిర్వహించే సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రేస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతనంగా చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులు విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, పిసిసి కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రానున్న సంస్థాగత ఎన్నికలలో

## కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలి

బిజెపిలో పాత, కొత్త భేదం లేదు: రాష్ట్ర చీఫ్ ఎన్ రామచంద్రరావు

**మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్పల్లి నాయకులు**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్ రాంచందర్ రావును ఆ పార్టీ శంకర్పల్లి మండల, మున్సిపల్ బిజెపి నాయకులు నగరంలోని ఆయన నివాసంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, భయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, మాజీ ఎంపీపీ నరసింహ, నేతలు ఉన్నారు.

# పోషమ్మ ఆలయానికి లక్ష రూపాయల విరాళం

లింగంధన గ్రామంలో ఆలయ నిర్మాణానికి బండేల రాజేందర్ రెడ్డి విరాళం




షాద్ నగర్. జులై 03(మన సాక్షి గొంతుక)రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో నిర్మాణంలో ఉన్న పోషమ్మ తల్లి ఆలయానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బండేల రాజేందర్ రెడ్డి లక్ష నూట పదహారు రూపాయల (1,00,116) విరాళాన్ని అందజేశారు.ఆయన ఆదివారం గ్రామానికి చేరుకొని, ఆలయ నిర్మాణ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా బండేల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ“పోషమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. పుణ్యకార్యాల్లో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. గ్రామ దేవత ఆలయాలు మన సంప్రదాయానికి ప్రతీకలు. ఈ ఆలయం శీఘ్రమే పూర్తి కావాలి. నా వంతుగా చిన్న సహాయంగా ఈ విరాళం అందజేశాను” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి నరసింహారెడ్డి, నాగిళ్ల చిన్న రామస్వామి, ఎన్. కృష్ణయ్య, ఎన్. జంగయ్య, ఎన్. సురేందర్, జి. రాములు, ఎన్. వినయ్, ఎన్. ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.దేవస్థాన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ“బండేల రాజేందర్ రెడ్డి ఇచ్చిన విరాళం గుడి నిర్మాణ పనులకు ఎంతో మేలు చేస్తుంది. ఆలయాన్ని త్వరగా పూర్తి చేసి తల్లి విగ్రహ ప్రతిష్ఠ జరిపేందుకు ప్రయత్నిస్తున్నాం. విరాళం అందించిన దాతకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు” అని పేర్కొన్నారు.గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై బండేల రాజేందర్ రెడ్డి సేవను ప్రశంసించారు.



## చిన్నారులలో ఆత్మవిశ్వాసానికి

# బలాన్నిచ్చిన టై బెల్టులు

చిన్న చిలకమర్రి పాఠశాలలో దాతల ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ

షాద్నగర్, జూలై 3 (మన సాక్షి గొంతుక):ఫరూక్నగర్ మండలంలోని చిన్న చిలకమర్రి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టైలు, బెల్టులు పంపిణీ చేశారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంచేందుకు, సమానత్వ భావన కలిగేందుకు దాతలు పల్లె నరసింహారెడ్డి, తెలుగు యాదయ్యలు ముందుకొచ్చారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య మాట్లాడుతూ “పిల్లలు పూర్తి యూనిఫామ్లో ఉంటే చదువుపై ఆసక్తి పెరిగి, ప్రవర్తనలో మార్పు వస్తుంది. టై, బెల్ట్, బూట్లు వంటి చిన్న అంశాలు వారిలో గొప్ప మార్పుకు దారితీస్తాయి” అని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి ఇటువంటి మానవతా సహకారాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగిళ్ల జగదీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజల సహకారం పాఠశాల వెలుగుల వైపు అడుగులు వేయేందుకు దోహదం చేస్తుందని అన్నారు.

## ఫీజు రియంబర్మెంట్, స్కాలర్షిప్ విడుదలకెవిద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బందు 2 వ రోజు విజయవంతం




మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జూలై 3గద్వాల్ జిల్లా కేంద్రంలో పీజీ డిగ్రీ కళాశాల కళాశాలలో బంద్ విజయవంతం%్ఖాఇూఖ% తెలంగాణ రాష్ట్ర పిలుపులో భాగంగా ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వండి విద్యార్థుల విద్య భవిష్యత్తు నిలబెట్టండి %్ఖాఇూఖ% జిల్లా అధ్యక్షులు హాలింపాష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్మేంట్ స్కాలర్షిప్ 7200 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు పై చదువులు చదవాలంటే కార్పొరేట్ కళాశాలలోని ఫీజులు కట్టాలని యాజమాన్యం ఒత్తిడి గురి చేయడం వల్ల విద్యార్థులు చదువులని మానేసే పరిస్థితి నెలకొంటుంది. విద్యార్థులకు రావలసిన బకాయిలు తక్షణమే విడుదల చేసి వారికి న్యాయం చేయాలని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తూ ఈరోజు నుండి మూడు రోజులపాటు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కళాశాలల బంద్ పిలుపునివ్వడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై స్పందించి తక్షణమే విద్యార్థులకు రావలసిన 7200 కోట్ల బకాయిలను విడుదల చేయాలని లేనియెడల సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(%్ఖాఇూఖ%) ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాము %ఖూఖీ×%, రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి %ఙచీూఖీ% రాష్ట్ర అధికారి ప్రతినిధి సుభాన్ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ కార్యక్రమములో %్ఖాఇూఖ% జిల్లా నాయకులు %ూ+% కళాశాల శ్రీనివాస్ నాయక్,మోహన్, రామకృష్ణ, అశోక్, వంశీ, స్వామి తదితరులు పాలుగోన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన
## కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మింగని మనోహర్

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిబీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ అన్న జన్మదినం సందర్భంగా ఈరోజు వారి నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్,ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, మానవ హక్కల జిల్లా అధ్యక్షుడు %వీ౦% జాహింగిరి,కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షులు పోతారం సతీష్, మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రోడ్ల దుస్థితి.. ప్రజలకు ముప్పే!

షాద్‌నగర్ రూరల్, జూలై 3 (మన సాక్షి గొంతుక):ఫరూక్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం నుంచి ఇప్పలపల్లి, షాద్‌నగర్ మార్గంలో రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో రోడ్డు ముడిచేసినట్లు తవ్వి వదిలేసిన అధికారులు పర్యవేక్షణలో విఫలమయ్యారు.చిన్నచిన్న గుంతలుగా ఉండే రోడ్డు ఇప్పుడు పెద్ద పెద్ద మురికిగుంటలుగా మారిపోయింది. వాహనదారులు ఏటవాల్లాంటి గుంతల్లో పడిపోతూ ప్రమాదాలకు లోనవుతున్నారు. పైగా రెండు వైపులా తవ్వకాలు పూర్తి కాకపోవడం, వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ప్రజల ఆవేదన:"వర్షాకాలం వచ్చాకే గుర్తొచ్చే రోడ్డు పనులు ఎందుకు? మా నిత్య ప్రయాణం నరకంలా మారిపోయింది.. పిల్లలు స్కూళ్లకు వెళ్లడానికి భయపడుతున్నారు. వృద్ధులు బయటకి రావడానికి కూడా వీలుకాదు" అంటూ వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు ప్రజల డిమాండ్:ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పునర్నిర్మాణ పనులను ప్రారంభించాలని, ప్రజల భద్రతను గౌరవించాలని ప్రజలు కోరుతున్నారు.




## దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 03, (మనసాక్షి గొంతుక) : మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ పై దాడి చేసిన ఆ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిఎన్జీవోఎస్ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. గురువారం టిఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిలుక నర్సింహ్మా రెడ్డి, ముకురమ్ ల ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పాలితిన్ సంచుల రహిత దినోత్సవ కార్యక్రమం







మనసాక్షి గొంతుక : మంచిరియల్ఈరోజు లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ సఖి ఆధ్వర్యంలో గౌతమి నగర్ లో అంతర్జాతీయ పాలిథిన్ సంచుల రహిత దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడప ప్రచారం చేయడం జరిగింది. ఈ గడపగడప ప్రచారంలో ప్లాస్టిక్ , పాలిథిన్ బ్యాగులు వద్దు..... కాటన్ ,పేపర్ బ్యాగులు ముద్దు అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. గడప గడప ప్రచారంలో సఖి ఆధ్వర్యంలో 50 కాటన్ బ్యాగులను పంచడం జరిగింది. గౌతమి నగర్ లోని షాపులలో పాలిథిన్ బ్యాగులు వాడితే వచ్చే నష్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. పాలిథిన్ బ్యాగుల వాడకం క్యాన్సర్ కు కారణం అని, భూగర్భ జలాలు తరిగిపోతాయని, భూమిలో కలిసిపోవడానికి వేయి సంవత్సరాలు పడుతుందని నష్టాల గురించి వివరించి ప్లాస్టిక్ ని పాలిటెన్ని నిషేధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సఖి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ సఖి ప్రెసిడెంట్ నాగుల రూప, ట్రెజరర్ బాలేశ్వరి, సెక్రటరీ ఖలీషా, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ బండ శాంకరి, బోర్డు మెంబర్స్ గజ్జల శోభారాణి ,శివరాణి , పద్మ మొదలగువారు పాల్గొన్నారు.



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 3గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నాలుగు సైబర్ మోసాల కేసులు నమోదు.లోన్ స్కాం %-% ఫేక్ లోన్ ఆఫర్‌లో బాధితుడు రూ.40,270 కోల్పోయి ఫిర్యాదు చేయగా, పూర్తి మొత్తం ఫ్రీజ్ చేయబడిందన్నీ స్టాక్ మార్కెట్ మోసం %-% నకిలీ యాప్స్ ద్వారా రూ.50,000 మోసపోయిన ఘటనలో రూ.23,420 ఫ్రీజ్ చేయగలిగారని.పార్ట్ టైం జాబ్/ఇన్వెస్ట్‌మెంట్ స్కాం %-% అధిక రాబడి హామీ ఇస్తూ ఇద్దరు బాధితులు రూ.6.53 లక్షలు పోగొట్టుకున్నట్లు. ఇందులో రూ.50,767 ఫ్రీజ్ చేయబడింది. అట్టి డబ్బును కోర్టు ద్వారా తిరిగి ఇవ్వబడుతుంది అన్ని తెలిపిన గద్వాల్ పట్టణ ఎస్సై కళ్యాన్ కుమార్.కావున ఎవరైనా వ్యక్తులు సైబర్ క్రైమ్ బారిన పడిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి లేదా %ఘఘ.ఎవవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% నందు ఫిర్యాదు చేయండి లేదా దగ్గరి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయండి. ఒక్క గంట లో కాల్ చేసినటు అయితే అది గోల్డెన్ అవర్ లో అమౌంట్ ఫ్రీజ్ చేయుటకు ఆస్కారం ఉంటుంది. కావున వీలైన తొందరగా ఫిర్యాదు చేయగలరు అన్ని గద్వాల్ పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తెలియజేశారు.

## వాహనాలు తనిఖీలు చేసిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 03.రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్మపల్లి అండర్ బ్రిడ్జి వద్ద మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్శశిధర్ రెడ్డి వాహనాలు గురువారం తనిఖీ చేశారు.సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వానాదారులు తప్పకుండా వాహన పత్రాలు కలిగి ఉండాలని, సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని, ద్విచక్ర వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనములు నడపరాదని, రాంగ్ రూట్లో వెళ్లరాదని కోరారు. ఈ తనిఖీలలో రామకృష్ణాపూర్ ఎస్సై జి. రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గురు పౌర్ణమి మహోత్సవాన్ని వైభవంగా జరపాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఖానాపూర్ సత్యనారాయణ గుట్టపై వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఏకశిల విగ్రహ దేవస్థాన మందిరం లో గురుపౌర్ణమి మహోత్సవం, మూడు రోజులు కొనసాగుతాయని, సాయి సేవకులు మదుపు వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన గురుపౌర్ణమి ఉత్సవాల కర పత్రాలను ఆవిష్కరించి అనంతరం అయన మాట్లాడుతూ... స్వస్తిశ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఆషాడ సిద్ధ పౌర్ణమి జూలై 10 న గురువారం గురు పౌర్ణమి శుభ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సద్గురు సాయినాథ్ మందిరం లో బాబా వారికి విశేష పూజలు జరుపబడుతాయని, జూలై 9 న బుధవారం ఉదయం 6 గంటలకు హారతి, 7 గంటల నుండి 11 గంటల వరకు సాయిబాబా వ్రతాలు, అర్చనలు ,అభిషేకాలు, గురువారం ఉదయం 6 గంటలకు హారతి, 6:30 గంటలకు నిజాభిషేకం, అర్చనలు, 108 కళాశాలచే అభిషేకం, కనకాభిషేకం, సహస్ర పుష్పాభిషేకం, జూలై 11 న శుక్రవారం ఉదయం ఆరు గంటల నుండి సంప్రోక్షణ హారతి, నిజాభిషేకం, మధ్యాహ్నం హారతి, తదనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6:30 గంటలకు సర్వదర్శనములు, భజనలు శేష హారతి ఉంటుందని, ఈ మూడు రోజుల ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని షిరిడి సాయిబాబా తీర్థ ప్రసాదాల స్వీకరించాలని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భర్తాకి జగన్, ఆముదాల యాదగిరి, కరుణాకర్, ఆర్ శ్రీనివాస్, కేడియం శ్రీనివాస్, ఎం రవి, వెంకటరెడ్డి, యాదగిరి, రామకృష్ణ, ప్రసాద్, ఎం యాదయ్య, పి శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలతోనే అభివృద్ధి.!

షాద్ నగర్/కొందుర్గు రూరల్ 03(మన సాక్షి గొంతుక)మహిళలతోనే బీసీలు మరింత అభివృద్ధి అవుతారని అన్నారు రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ ముదిరాజ్,షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షురాలు బాస వరలక్ష్మి...బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆదేశాల మేరకు గాను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు కొందుర్గు మండల బీసీ సేన మహిళా అధ్యక్షురాలు వీరపురం అనిత శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గంగన్నగూడ గ్రామంలో మహిళా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ ముదిరాజ్,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి హాజరయ్యారు.ఇందులో భాగంగా గంగన్నగూడ అధ్యక్షురాలుగా కమ్మరి ఈశ్వరి,ఉపాధ్యక్షురాలుగా కల్లాల చంద్రకళ గౌడ్,ప్రధాన కార్యదర్శి కొత్తగాడి జయమ్మ ముదిరాజ్,కార్యదర్శి చాకలి పద్మ,ప్రచార కార్యదర్శిగా పిచ్చకుంట్ల యాదమ్మ,సహాయ కార్యదర్శి గౌసియా బేగం,కోశాధికారిగా కుమ్మరి సంతోష లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు,నియోజకవర్గం అధ్యక్షురాలు కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ,,,బీసీలు అన్ని రంగాలలో అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హక్కుల సాధనకై బీసీల ఐక్యమత్యం ఎంతో అవసరమ్మన్నారు.బీసీల హక్కుల సాధనకై రాజ్యాధికారం దిశగా ప్రతి బీసీ సైనికులు కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నందిగామ మండలం ఉపాధ్యక్షులు నర్సింలు,కొందుర్గు మండల అధ్యక్షులు ఐలాపురం రమేష్,ఉపాధ్యక్షలు గౌరి శంకర్,మహిళలు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు...

# కదం తొక్కిన ఫార్మా రైతులు





మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఫార్మా రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫార్మా సిటీ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో కుర్మిద్ద గ్రామం నుంచి తాటిపర్తి, నానక్ నగర్ మీదుగా మేడిపల్లి వరకు ఫార్మసిటీ బాధిత రైతులు, రైతు కూలీలు, గ్రామస్తులు పాదయాత్ర చేశారు. గతంలో ప్రతిపక్షం లో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు ఫార్మా సిటీ రద్దు చేస్తామని, భూములు, వ్యవసాయం కాపాడుతామని, హామీలు ఇచ్చి, ఓట్లు వేయించుకుని గెలిచారు. ఇక్కడ వచ్చిన ప్రతీ నాయకుడికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పదవులు వచ్చాయి. ఇప్పుడు సీఎం దగ్గర నుంచి ప్రతీ ఒక్కరు మాట మార్చి, ఫార్మా సిటీ జీవో ని రద్దు చెయ్యకపోగా, మళ్ళీ రైతుల భూములు ఇయ్యాలని మోసం చేస్తున్నారు. ఇప్పటి వరకు మేము మీ భూములు కాపాడుతాం అని నమ్మించి ఇప్పుడు భూములు ఇయ్యవలసిందే అని జులుం చేస్తున్నారు – రైతులకి పంటలు రుణాలు, రైతు భరోసా రాకుండా చేసి రైతులని టార్చర్ పెట్టి భూములు గుంజుకోవటానికి చూస్తున్నారు. ఇక ఈ మోసానికి వ్యతిరేకంగా మరల మేము ఉద్యమం మొదలు పెట్టాము. ఇందులో భాగంగా గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో మాకు సంఘీ భావం తెలుపుతూ తెలంగాణ పీపుల్స్ జేఏసీ జాయింట్ కన్వీనర్ కన్నేగంటి రవి, మానవ హక్కుల వేదిక విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ బాబు రావు, హై కోర్టు అడ్వకేట్ శ్రీకాంత్, ఫార్మా సిటీ వ్యతిరేక కమిటీ సభ్యులు కవుల సరస్వతి ముఖ్య అతిదులుగా హాజరై. ఈ యాత్రలో కుర్మిద్ద, తాటిపర్తి, నానక్ నగర్ మాజీ సర్పంచులు రాజ శేఖర్ రెడ్డి, దూస రమేష్, దంతుక పెద్దయ్య, కుందారపు నారాయణ, కానమోని గణేష్, మహిపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, అనంత్ రెడ్డి, అనసూయమ్మ, శ్రీకాంత్ నాయక్, జక్కుల వెంకటేష్, ఆరెపల్లి లింగం, దేవోజీ, పంగ వినోద్ రెడ్డి, గోదాసు నర్సింహా, బర్ల మల్లేష్, భగవంత్ రెడ్డి, అభిలాష్, పాపి రెడ్డి, విస్లావత్ రాజు, విస్లావత్ శంకర్ నాలుగు గ్రామాల రైతులు, మహిళలు, రైతు కూలీలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.